# నా అంగ అవయవాలతో !

*(పరమ పూజ్య గురుదేవులు ద్వారా అనేక సందర్భాలలో ఇవ్వబడిన మహత్వపూర్ణ నిర్దేషములు. ఇవి ప్రతిలోకసేవకుడు, కార్యకర్త-సమయదాని-సమర్పిత శిష్యునికి అన్వయిస్తాయి. దీనిలో, కార్యకర్తలు, వారి చింతన, జీవనశైలి ఎలాగ వుంచుకోవాలో నిర్దేశించారు).*

**(దీనిని నిత్యము ఒక సారి తప్పక చదవండి).**

* * * * *

-- ఈ మనోభావాలు వ్రాస్తున్నది నా మూడు వ్రేళ్ళు, కాని ప్రస్తుతం రూపు దిద్దుకొని కార్యాన్వితమవుతున్న ఈయోజనని ఈకాగితము, కలము మరియు వ్రేళ్ళు పూర్తి చేస్తాయి అని అనుకో కూడదు. పూర్తిచేసే బాధ్యత మీది, అనగా మా నైష్ఠిక (నిష్ఠకలిగిన) కార్యకర్తలదే.

--- ఈ విశాలమయిన యోజనకు ప్రేరణ పైనున్నవారు అందించారు. ఒకానొక దైవీ శక్తి చెప్పడమో, వ్రాయించడమో చేస్తున్నది. మస్తిష్కము, హృదయము యొక్క ప్రతి కణము, అణువు దానిని వ్రాస్తున్నది. కేవలం వ్రాయడమే కాదు, దానిని పూర్తిచేయుటకు వ్యవస్థ కూడా తయారు చేస్తున్నది. యోజన పూర్తిచేయుటకు ఎందరి, ఎన్ని విధముల మనోయోగము మరియు శ్రమ, సాధన వగైరాల ఎంత భాగము వుంటుందో? కేవలం వ్రాసే వ్రేళ్ళు ఉండక పోవచ్చు, లేక కాగితం కలము కరిగిపోవచ్చు, అయినా పని మాత్రం ఆగదు. ఎందువలన అంటే ప్రతి ఒక రక్త కణము, మస్తిష్కము యొక్క ప్రతి అణువు దాని కొరకు పని చేస్తున్నాయి. ఇంతే కాకుండా, కంటికి కనిపించని, చూపజాలని ఆ దైవిసత్తా కూడా నిరంతరం సక్రియముగా వున్నది.

-- చాలా పెద్ద యోజన! పేరు "యుగ పరివర్తన" ఎంత పెద్దదో అంత పెద్ద యోజన ఇది. దీనికి అనేక వరిష్ఠుల గొప్ప యోగదానం అవసరం. దాని శ్రేయస్సు కాకతాళీయంగా ఎవరికైనా చెంద వచ్చు.

-- ఈ ఇవ్వబడ్డ యోజనని అనేక సార్లు చదవండి. దీనిలో అత్యధిక యోగదానం ఇప్పుడు నా శరీరము యొక్క అంగ-అవయవములుగా ఉన్నవారిదే అవుతుంది అనే దృష్టితో చదవండి. మీ అందరి సమిష్ఠి శక్తియే ఈపంక్తులు వ్రాస్తూన్న వ్యక్తి.

-- పని ఎలా పూర్తి అవుతుంది? ఇన్ని వనరులు ఎక్కడ నుండి వస్తాయి? ఆ చింత మీకు వద్దు. చేయమన్నవాడే వనరులు కూడా సమకూరుస్తాడు. అత్యధిక శ్రమ, సమర్పణలో ఎవరు ముందుకు వున్నారో అన్నదే మీరు ఆలోచించండి.

-- వనరులు, యోగ్యత, శిక్షణ వగైరా విషయాలలో హనుమంతుడు తన సముదాయంలో నగణ్యుడు. వాని గడిచిన కాలము పారిపోయిన సుగ్రీవుని నౌకరీలో గడిచింది. కాని ఎప్పుడైతే, పూర్తి సమర్పణతో ఆయన ఒక మహత్తరమైన శక్తితో కలిశాడో, అప్పుడు లంకా దహనము, సముద్రము దాటడము మరియు పర్వతాలను పెకలించడము, రామ-లక్ష్మనుని భుజములపై

వుంచి తిరగే శ్రేయస్సు వానికే లభించాయి. మీలో ప్రతి ఒక్కరు నుండి నేను ఆశిస్తున్నది ఏమిటంటే, ఏ పరిజనుడు కూడా హనుమాన్ కంటే తక్కువ స్థాయిలో వుండకూడదని. నా అభిన్న సహచరులు ఎవరూ వారి కర్తృత్వం లో వెనుకుండకూడదు.

-- పని ఏమిటి చేయాలి? అనేది, దానికి తగిన నిర్దేశము, సలహాలు మీకు అందుతూవుంటాయి. పనులు మారుతాయి కూడా, అయి-అవకుండా కూడా వుంటాయి. మీరు గుర్తుంచుకోవలిసినది ఏమిటంటే,

ఏసమర్పణ భావంతో, మీరు ఇంటినుండి బయలుదేరి నాదగ్గరకి వచ్చారో, ఆభావం దినదినాభివృద్ధి చెందాలి. అది ఏమాత్రము తక్కువ కాకూడదు.

-- పని ఎంత విస్తృతమైనదో తెలుసుకోండి. లక్ష్యందాకా మీ ప్రయత్నం చేరకపోవచ్చు, గాని అద్భుతం, సాటిలేనిది, అసాధరణమైనది మరియు చారిత్రకమైనది అని చెప్పుకోగలిగే స్థితికి తప్పక చేరుతుంది. దీనికి చాలా వనరులు కావలసినది నిజమే. దాని బాధ్యత దివ్యశక్తికి వదిలి వెయ్యండి. మీరు చేయవలిసింది అంతా, మీ శ్రమ, సమయము, గుణ-కర్మలు, స్వభాములో ఏలోటూ రాకూడదు. విశ్రాంతి గూర్చి ఆలోచించవద్దు. ఈపనిలో పూర్తిగా మునిగి, ఎంత చేయగలను అనే ఒక్క విషయమే పగలు రాత్రి ఆలోచించవలసినది. చేతలలో ఎంత ముందుకు ఉండ గలుగుతాను? ఎంత బరువు వహించగలుగుతాను? స్వయం వినమ్రత కలిగి, ఇతరులను పెద్దవారుగా భావించండి. స్వయంసేవకుడు అవటం గౌరవనీయమని భావించండి. దీనిలోనే మీగొప్పతనం వుంది.

-- మీరు, మీ అలసట, ఇబ్బందిని తలవకండి. చేసినదానికి అహంకారం తెచ్చుకోకండి. మీ ఆలోచనలు, శ్రద్ధ మరియు శ్రమ ఎంత పెద్ద పాత్ర వహించినది? మీరు ఎంత దురం దూక గలిగేరు? ఇవే మీ అగ్ని పరీక్షలు. దీనిలోనే మీ గౌరవం మరియు మీ సమర్పణ యొక్క సార్థకత ఉన్నవి. మీ మిత్రుల ఉత్సాహం తగ్గనీయ కండి. అది దినదినాభివృద్ధి చెందేటట్లు చూడండి.

-- రాబోవు రోజలలో మిషన్ యొక్క పనులు చాలా పెరుగుతాయి. ఇప్పటికంటె ఎన్నోరెట్లు హెచ్చుతాయి. ఈపనుల కొరకు మీ తత్పరత అతిఉన్నత స్థాయిదని చెప్పుకోతగినట్లు ఉండాలి. మధ్య-మధ్యలో చేసిన పని యొక్క హెచ్చు-తగ్గులు చూసుకోంటూ స్వయాన్ని కార్య-సాధకునిగా భావించండి. మనము పరమ ఆనందం పొందుతూ, ప్రేరేపించిన శక్తికి ఘనిష్టులమవాలి, రామ పంచాయత్ లో ఆరవ వానిగా దూరిన హనుమాన్‌వలె అనిపించాలి.

-- సారాంశం చెప్పాలంటే, మీరు నిత్యం మీ అంతరాత్మను ఏమని ప్రష్నించాలంటే, నేను చేయగలిగిన పనులలో ఎక్కడా ఏలోపము లేదు కదా? చేసే చర్యలలో తెలియకుండా సోమరితనము, నిర్లక్ష్యము లాంటివి దూరడానికి అవకాశము ఇవ్వలేదు కదా? నా క్రమశిక్షణలో ఏలోటు రాలేదు కదా? మీరు చేసే పనులు, ఇతరులు చేసే వానికన్నా పెద్దవి అని భావించే

అహంకారము, మీకు తెలియకుండా మీలో ప్రవేశించలేదు కదా?

-- ఈవిస్తృత మయిన యోజన పూర్తి అయి తీరుతుంది. చూడవలిసినదంతా, ఈ అగ్ని పరీక్ష సమయములో మీ శరీరము, మనస్సు మరియు క్రియలలో ఏలోపము రాకూడదు అని. పెద్ద పనులు ఎల్లప్పుడు పెద్ద వ్యక్తిత్వములు చేస్తాయి. మన గొప్పతనము వారి శ్రమ, మనోయోగము, త్యాగము మరియు అహంకార రహితముల లో వుంటుంది. రానున్న కార్యక్రమం చాలా ఉన్నతమైనది. మీ ఔన్నత్యం దానికంటె తక్కువ కాదనే ఆశ, కోరిక మరియు నమ్మకముతో, అడుగులు ముందుకు వేయు చున్నాను. ఈ కఠిన సమయములో మీరు ఎవరూ వెనకపడి, తరువాత పశ్చాత్తాపము పడకండి..

*-- పండిత శ్రీరామశర్మ ఆచార్య*

*(హిందీ మూలం నుండి అనువాదం)*

* * * * *